RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 09 పేజీలు - 08 ఆదివారం 07 డిసెంబర్ 2025

## షామీర్ పేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ..డ్రైవర్ మృతి**




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 06:** మేడ్చల్ జిల్లా శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ చౌరస్తా దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అలియాబాద్ నుంచి శామీర్ పేట వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను శామీర్ పేట నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ట్రాక్టర్ అదుపు తప్పి రాంగ్ రూట్‌లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఆకాష్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద ధాటికి ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలైంది. ఈ ప్రమాదంతో రాజీవ్ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇరువైపుల కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపో యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాక్టర్?ను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్?ను క్లియర్ చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణా లపై ఆరా తీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మహానటి సావిత్రికి మరణం లేదు

- చిత్ర పరిశ్రమలో ఆమె చరిత్ర చిరస్థాయి
- అలాంటి నటులు నేడు లేరు..రారు
- మంచి సినిమాలు తీస్తే అంతా ఆదరిస్తారు
- సావిత్రి మహోత్సవంలో వెంకయ్యనాయుడు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 06:** మహానటి సావిత్రికి మరణం లేదని, ఆమె చరిత్ర అజరామరమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. చిత్రపరిశ్రమ ఉన్నంత వరకు ఆమె జీవిస్తూనే ఉంటుందని అన్నారు. 'మహానటి' సావిత్రి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన అనేక విషయాలపై మాట్లాడారు. మహానటిగా ప్రేక్షకాభిమానం సొంతం చేసుకున్న మిగతా2లో...

## తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్శించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 06:** గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు.డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు మిగతా2లో...

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి...

ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు

పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు



2లో

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఐదుగురు ఏపీ భక్తుల మృతి



2లో

## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ట్వీట్



2లో

## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్



**తొలి అక్షరం/దేవరకొండ,డిసెంబర్ 06:** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్-ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని మిగతా2లో...



## అంబేడ్కర్‌కు సిఎం రేవంత్ నివాళి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 06:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు సిఎం రేవంత్ ఘనంగా నివాళి అర్పించారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా.. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

## డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో దర్యాప్తు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 06:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు మిగతా2లో...

## విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 06:** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలు పెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ మిగతా2లో...



## గ్లోబల్ సమ్మిట్ కాదు..యూరియా సంగతి చూడండి

- ఉత్తర కుమార ప్రగల్భాలకు పరిమితమైన రేవంత్
- విమర్శలు చేసిన మాజీ మంత్రి హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 06:** రాష్ట్రంలో యూరియా కష్టాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి గారూ.. నిన్ననే మీరు పర్యటించిన నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపూర్ మండలం ధర్మరావు పేట గ్రామంలో యూరియా కోసం రైతులు పడుతున్నఅగచాట్లు ఇవి అని ఒక వీడియోను సోషల్‌మీడియా వేదికగా పోస్టు చేశారు.రైతులకు యూరియా సరఫరా మిగతా2లో...

## హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

- హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట




2లో

# మహానటి సావిత్రికి మరణం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సావిత్రి 90వ జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పిస్తున్నా. 'సావిత్రి మహోత్సవం' అని ఈ కార్యక్రమానికి మంచి పేరు పెట్టారు. సావిత్రి జీవితం నుంచి ఎన్నో విషయాలు నేటితరం నేర్చుకోవచ్చు. నటిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆమె పాటుపడ్డారు. కంటితో కోటి భావాలు, నవరసాలు పలికించే ఆమె నటన అద్భుతం అన్నారు. ప్రస్తుతం అలాంటి నటీమణులు లేరు. ఈ విషయం చెప్పడానికి నాకు ఏ సంకోచం లేదు. నేటి సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం తగ్గిపోతోంది. కుటుంబ విలువలు ఉన్న సినిమాలు రావడం లేదు. అభినయం ప్రదర్శించే కథానాయికలను వేళ్ల మీద లెక్క పెట్టి చెప్పవచ్చు. ప్రస్తుతం ఒకరిద్దరు అలాంటి నటీమణులు ఉన్నా, వారికి తగిన అవకాశాలు రావడం లేదు. సినీ ప్రముఖులు ఈ దిశగా ఆలోచించాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే మంచి సినిమా తీస్తే తనతో సహా అందరూ ఆదరిస్తారని, ఈ ప్రపంచంలోనే అత్యంత చవకైన వినోదం సినిమా మాత్రమేనని వెంకయ్యనాయుడు అన్నారు. తెలుగు సాహిత్యంలో ఉన్న ఎన్నో కథలను దర్శక-నిర్మాతలు ధారావాహికల రూపంలో నేటి తరానికి అందించాలని కోరారు. ఈటీవీ విన్ 'కథాసుధ' పేరుతో చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సినిమా వ్యాపారమే అయినా, అది కళాత్మకమని నిర్మాతలు గుర్తు పెట్టుకోవాలన్నారు.. 'మహానటి' మూవీని అద్భుతంగా తీశారు. అశ్వనీదత్ కుమార్తెలు, ఆయన అల్లుడు నాగ్ అశ్విన్‌కు నా అభినందనలు. ఆ సినిమా చూస్తుంటే పాత రోజులన్నీ గుర్తు వస్తాయి. ప్రతి నిర్మాత ఇలాగే ఆలోచించాలి. మనవైన కథలు ఎన్నో ఉన్నాయి. మంచి సినిమా ఉంటే నాతో సహా అందరూ చూస్తారు. దగ్గుబాటి రానా నిర్మించిన '35: చిన్న కథ కాదు', దిల్‌రాజు కుమార్తె హన్షిత నిర్మించిన 'బలగం', కొణిదెల నిహారిక 'కమిటీ కుర్రాళ్ళు', సుకుమార్ కుమార్తె సుక్రీతి 'గాంధీతాత చెట్టు' ఇలా ఎన్నో చిత్రాలు ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకోవడంతో పాటు, అవార్డులు సొంతం చేసుకున్నాయన్నారు.మన జీవనంలో అత్యంత చౌకగా లభించే వినోదం సినిమా. అప్పటి సినిమాల్లో హీరో-హీరోయిన్ ఒకరినొకరు తాకకుండా శృంగారాన్ని పండించేవారు. ఇప్పుడు తాకిన, గోకినా ఏం జరగడం లేదు. అంత తేడా వచ్చేసింది. సావిత్రిలాంటి నటికి మరణం లేదు. ఆమె మంచితనం కూడా చిర యశస్సు అందించింది. సినిమా వినోదం పాటు, సందేశానికీ ప్రాముఖ్యత ఇవ్వాలి. సందేశాత్మక సినిమాలు ఎవరు చూస్తారని అందరూ అనుకుంటున్నారు. రామోజీరావుగారు తీసిన సందేశాత్మక సినిమాలు ఆడలేదా? నేటి దర్శక-నిర్మాతలు ఆ అభిప్రాయాన్ని మార్చుకుని, కళాత్మక సినిమా తీయాలని కోరుకుంటున్నాఅని వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల భరణి తదితర నటులు, సావిత్రి కూతురు విజయచాముండేశ్వరి పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2 లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చో బెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంత కాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేల నూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, గుత్తా సుఖేం దర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

## ● హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 06:** హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# గ్లోబల్ సమ్మిట్ కాదు..యూరియా సంగతి చూడండి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం చేతగాని రేవంత్ రెడ్డి, ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిండని హరీశ్‌రావు మండిపడ్డారు. విజయోత్సవాల పేరిట ప్రభుత్వ ధనం దుబారా చేస్తూ.. చేసింది లేక, చెప్పకునేది లేక గప్పాలు కొట్టిండని విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్ అంటూ, విజన్ 2047 అంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న రేవంత్ రెడ్డి , ముందు రైతులకు యూరియా సరఫరా చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ ప్రణాళికను గాలికి వదలి రైతులు, మహిళలు, వృద్ధులు అందర్నీ యూరియా కోసం గంటల కొద్దీ క్యూ లైన్లలో నిలబెడే పరిస్థితి తెచ్చావని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. మీ దుర్మార్గ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. మీ రైతు వ్యతిరేక విధానాతో రైతులు నరకం చూస్తున్నారని అన్నారు. గత సీజన్ యూరియా కష్టాలు, చేదు అనుభవాల నుంచి మీరు, మీ ప్రభుత్వం ఏం నేర్చుకోకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. సీజన్ ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే, ముమ్ముందు పరిస్థితి ఇంకా ఎంత దారుణంగా ఉంటుంది? అని ప్రశ్నించారు. యూరియా కొరత రాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 06:** తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 06:** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.

# ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి...

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 06:** ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

# డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# వికాస్ పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 6:** తొర్రూరు డివిజన్ లోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ హై స్కూల్ లో శనివారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రకరకాల పండ్లతో అనేక రకాలుగా కుందేలు, జింక, హంస, తాబేలు, గొడుగు, తామర పువ్వు, ఎలుక, వినాయకుడు, ఆక్టోపస్, డాల్ఫిన్, పాండా వంటి అనేక రకాల ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ. ప్రతిరోజు పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, సీజనల్ గా లభించే పండ్లను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ప్రతి పండులో రకరకాల పోషకాలు విటమిన్లు మనిషికి అందుతాయని తెలిపారు. ప్రస్తుత హడావుడి జీవన విధానంలో ఫలాలు మనకు ఎంతో అవసరమని వాటిలో ఉండే విటమిన్లు, ఫైబర్స్ మనకు ఎంతగానో ఆరోగ్యాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి, శ్రీలత, ప్రిన్సిపాల్ నాగరాజు, వేణుమాధవ్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# " సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి"



**తొలి అక్షరం/మహబూబాబాద్ డిసెంబర్ 6:** సైబర్ నేరారి పట్ల అప్రమత్తంగా ఉండాలని భరోసా ఎస్సై ఝాన్సీ, సైబర్ నేరాల ఎస్సై కరుణాకర్ లు హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో జిల్లా ఎస్పీ వైద్యుల శబరిష్, ఉమెన్ సేఫ్టీ విభాగాల ఆదేశానుసారం భరోసా టీం, సైబర్ క్రైమ్ టీం లు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భరోసా ఎస్సై ఝాన్సీ ,సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ రకరకాల పద్ధతుల్లో మాయమాటలు చెప్పి ఆఫ్లైన్లో , ఆన్లైన్లో పిల్లలను, మహిళలను మోసాలు చేస్తున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో దాదాపు 550 మంది విద్యార్థినీ విద్యార్థులకు మహిళలపై పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాల పట్ల, ఆన్లైన్లో లైంగిక వేదింపులు పై ,సైబర్ నేరాల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా భరోసా టీం, ఆన్లైన్ ప్లాట్ఫారమ్ లో జరుగుతున్న లైంగిక వేదింపులు గురించి వివరించడం జరిగింది. ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ లో బాలికల పై జరిగే సైబర్ నేరాల గురించి కూడా నాటక రూపకంగా వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు లైంగిక ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై మరియు పిల్లలపై అనుచితంగా అసభ్యంగా పోస్టు, కామెంట్స్ సోషల్ మీడియా లో పెడితే ధైర్యంగా పోలీస్ వారికి సమాచార అందించాలని సూచించారు. సైబర్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్టు, లోన్ ఆప్ ఫ్రాడ్స్, సైబర్ స్టాకింగ్ , ఆన్లైన్ ట్రెడ్స్ వివిధ రకాల సైబర్ నేరాల గురించి, ప్రస్తుతం సమాజంలో జరిగిన సైబర్ నేరాల కేసు స్టడీ లను విధ్యార్థులకు వివరించి,సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని వారు పేర్కొన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు. భరోసా సెంటర్ విధులు గురించి, మహిళలకు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, ఫోక్స చట్టం గురించి కొన్ని కేస్ స్టడీ ల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల నియత్రణ చేయుటలో భాగంగా చివరిగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సుగుణ , హైస్కూల్ అధ్యాపక సిబ్బంది, భరోసా సెంటర్ కో-అర్దినటార్ ,కౌన్సలర్ జ్యోష?,సపోర్ట్ పర్సన్స్ k.uÉ;, D.E.O&Accountant B.రేణుక, రిసిప్షనిస్ట్ మౌనిక పాల్గొన్నారు.

# నేనాలలో బీజేపీ జ్వాల రగుల్చిన రేణుక సురేష్!

**"అబద్ధాలకు గ్రామం తలొగ్గదు.. నిజం మాట్లాడే నాయకత్వమే కావాలి"**

**కేంద్ర నిధులతోనే అభివృద్ధి కత్తెర గుర్తుకు ఓటేసి నేనాలకు నూతన దిశ చూపండి: రేణుక**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 6:** నెల్లికుదురు మండల కేంద్రంలోని నేనాల గ్రామంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి తోట రేణుక సురేష్ ప్రచార రగడ మోగించారు. రేషన్ షాపులో బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆమె గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడి, స్థానిక సమస్యలు నుంచి అభివృద్ధి దిశ వరకు వివరణాత్మకంగా చర్చించారు. ఆమె స్పందనలో స్పష్టత, విమర్శల్లో ఆత్మవిశ్వాసం కనిపించడంతో గ్రామంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. రేణుక ఘాటుగా మాట్లాడుతూ "కేంద్రం పంపిన బియ్యాన్ని రాష్ట్రం పంపిందని చెప్పే రాజకీయాలు ఇక పనిచేయవు. ప్రజల అభివృద్ధిని తమ నెంబర్లకు జోడించుకోవడం అసత్య రాజకీయాల పరాకాష్ట. ఈ ధర ప్రయోజనాలు మోసగాళ్లకు కాదు, నిజాయితీగా పని చేసే వారికే రావాలి" అని విమర్శించారు. అదే సమయంలో అభివృద్ధి దిశగా ఆమె ప్రస్తావిస్తూ "నేనాల గ్రామం మార్చబడాలంటే చదువున్న, బాధ్యత కలిగిన నాయకత్వం అవసరం. గ్రామ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మినీ అంగన్వాడీ కేంద్రయిఇవన్నీ కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయి. ఇక గ్రామం మరింత ముందుకు వెళ్లాలంటే కత్తెర గుర్తు గెలవాలి" అని ప్రజలను కోరారు. తాజాగా గ్రామంలో మౌలిక సదుపాయాల సమస్యలు పెరిగిన నేపథ్యంలో, రేణుక పలు హామీలను కూడా స్పష్టం చేశారు. "రేషన్ పంపిణీ పారదర్శకత నుంచి వీధిలైట్లు, మురుగు నీటి సమస్యలుప్రతి ఇంటి సమస్య నా బాధ్యత. మీ నమ్మకానికి నేను సమాధానం చెబుతాను" అని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్, నిమ్మకంటి యాకన్న, శివ సాయి, గిరిశెట్టి అశోక్, క్రాంతి కుమార్ తదితర బీజేపీ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములపల్లిలో అంబేద్కర్ వర్ధంతి

**● ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి: ఏబిఆర్ యూత్ వేములపల్లి అధ్యక్షుడు: పుట్టల మధు**







**తొలి అక్షరం /మిర్యాలగూడ/డిసెంబర్ 6:** వేములపల్లి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వేములపల్లి లోని అంబేద్కర్ కమిటీ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు పుట్టల మధు మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని వేములపల్లి జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాలలో, మోడల్ స్కూల్లో అంబేద్కర్ జీవిత చరిత్ర మీద వ్యాసరచన పోటీ నిర్వహించామని తెలిపారు. అందులో ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. పార్టిసిపెండ్ చేసిన ప్రతి ఒక్క విద్యార్థి కూడా బహుమతులు ప్రధానం చేశారు. అంబేద్కర్ సేవలు మరవరాని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీన సుజాత, జడ్.పి.హెచ్.ఎస్ వేములపల్లి ఉపాధ్యాయులు, అంబేద్కర్ యూత్ కమిటీ ఉపాధ్యక్షులు వంటపాక వంశీ, గుడుగుంట్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి రమణపల్లి సంజయ్, సహాయ కార్యదర్శులు దైవ సంజయ్, కోశాధికారి మాతంగి రీగన్,తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 6:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్, అడ్మిన్ ఆర్ ఐ అనిల్ లో ఆదేశానుసారం శనివారం పట్టణంలో శాంతి-భద్రతలను కాపాడే లక్ష్యంతో పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి పర్యవేక్షణలో, ఎస్సై షాకీర్ నేతృత్వంలో పట్టణ పోలీసు లు ముందస్తు భద్రతా చర్యలను చేపట్టారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రముఖ మసీదులు, దర్గాలు, ప్రజలు అధికంగా రద్దీ అయ్యే తొర్రూర్ బస్టాండ్, నెహ్రూ సెంటర్, మదర్ తెరిసా సెంటర్, బస్టాండ్ పరిసరాలు, ప్రముఖ దేవాలయాలు, రైల్వే స్టేషన్ ప్లాట్ఫారంల వద్ద బాంబ్ స్క్వాడ్ బృందం సవివర తనిఖీలు నిర్వహించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రతి మూలన నిఘా కట్టుదిట్టం చేశారు. తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో పాటు PC 514, PC 389, డాగ్-హ్యాండ్లర్ PC 265, అలాగే బ్లూకోట్ సిబ్బంది పాల్గొని ప్రాంతాలను సంపూర?ంగా పరిశీలించారు. ప్రజల భద్రతను ప్రధానంగా భావిస్తూ పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించినట్లు ఆయన తెలిపారు.

# రిమోట్ గుర్తుకు ఓటు వేయండి... ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

**కొందుర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బీమారం మానయ్య**





**తొలి అక్షరం/కొందుర్గు,డిసెంబర్ 06:** కొందుర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థి భీమారం మానయ్య ప్రచారంలో దూసుకెళు న్నారు. ప్రతి రోజు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పలకరిస్తూ, వారి సమస్యలు వింటూ, సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. ప్రచార కార్యక్రమంలో ప్రతి గడప ఆయనకు బ్రహ్మరథం పడుతుంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రజా ఆశీర్వాదమే నాకు బలమని మానయ్య స్పష్టం చేశారు. గ్రామంలో ఏ ఒక్క కుటుంబం వెనకబడిపోకుండా రహదారులు, నీటి సౌకర్యం, కాలువలు, స్ట్రీట్ లైట్స్, పేదలకు సంక్షేమ పథకాల లబ్ధి అన్నీ అందుబాటులోకి తీసుకురావడం నా మొదటి కర్తవ్యమని ఆయన తెలిపారు. ప్రతి గడపలో వినబడుతున్న ప్రజా స్పందన యువత, మహిళలు, వృద్ధులందరిలో కనిపిస్తున్న నమ్మకం. మానయ్య విజయాన్ని సూచిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. పార్టీ కాదు సేవ ముఖ్యమని నమ్ముతాను. మీ ఒక్క ఓటు నాకు బాధ్యత. మీ సేవకు అంకితం అవుతానని మానయ్య అభ్యర్థించారు. ఆదే వేళ గ్రామ అభివృద్ధికి తమ సంపూర? సహకారం అందిస్తామని స్థానికులు కూడా విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# గుడుంబా తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు

**● గుడుంబా నిర్మూలనకై అవగాహన**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 6:** గుడుంబా తయారుచేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి, ఎక్సైజ్ సిఐ చిరంజీవిలు హెచ్చరించారు. శనివారం పురపాలక సంఘ పరిధిలోని భవాని నగర్ తండాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో గుడుంబా నిర్మూలనకై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ గుడుంబా మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. గుడుంబా వ్యసనానికి బానిసలై వారి జీవితాలను, పచ్చని కుటుంబాలను పాడు చేసుకోవద్దని సూచించారు. అలాంటి వాటిని తయారుచేసిన, విక్రయించిన, ప్రోత్సహించిన వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తండావాసులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ టాస్కొఫోర్స్ సిఐ సి.హెచ్. నీరజ, ఎస్సై లు అశోక్, మౌనిక టౌన్ ఎస్సై షాకీర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి





**తొలి అక్షరం/వలిగొండ: డిసెంబర్ 6:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందఠరేగా మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందఠరేగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు అంజయ్య మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్, బేడ బుడగ జంగాల నాయకులు మత్తు రాములు, మల్లేష్, పోలేపాక సత్యనారాయణ, కూచిమల్ల భగవంతు, మల్లం నరేష్, కూచిమల్ల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 6:** రామన్నపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ యం.పి.టి.సి సాల్వేరు ఆశోక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు లి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..

## నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాకలు చేసిన చల్లా శ్రీపాల్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చల్లా శ్రీపాల్ రెడ్డి నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్ ఆధ్వర్యంలో రాబోయే ఐదు సంవత్సరాల ఎన్నికలలో అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తూ అభివృద్ధే ధ్యేయంగా ప్రజా అభీష్టం మేరకు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

## ఘన నివాళి



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 6:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలోన, ఆయన 69వ వర్ధంతి ప్రపంచ మేధా వి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహా నికి పూలమాలవేసి ఘన నివాళ్ళు అర్పించిన సామాజిక కార్యకర్త నోముల యాదగిరి అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక న్యాయ నిపుణుడు, ఆర్థికవే త్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, రాజకీయవేత్త, గొప్ప సంఘసంస్కర్త, అంతేకాకుండా స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి అని, ఆయనకు భారతరత్న పురస్కారం అయన మరణానంతరం 1990 సంవత్సరంలో ప్రధానం చేశారు ఇది భారతదేశంలో అత్యున్నత పురస్కారం అందజేసి వారిని గౌరవించారు అని వారు అన్నారు.

## ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేస్తాం: పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలిఅక్షరం/వరంగల్:** ప్రతిరోజు అభివృద్ధిలో భాగస్వామ్యం కావడమే మా దినచర్య అని ఎమ్మెల్యే నాయిని చెప్పారు.అభివృద్ధి పనుల్లో భాగంగ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 31వ డివిజన్ హంటర్ రోడ్ మహింద్ర షోరూం వద్దగల కాలనీలో సిసి రోడ్లు, సిసి డ్రైన్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి వాడా ప్రతి గల్లి అభివృద్ధి చేసే విషయంలో కట్టుబడి ఉన్నామని అన్నారు.గతంలో ఏ ఎమ్మెల్యే ఈ వాడలకు వచ్చిన దాఖాలాలు లేవని ఎవ్వరు ఇక్కడి ప్రజలను పట్టించుకోలేదని అన్నారు.ప్రజాపాలనలో అభివృద్ధి విషయంలో మేము అలాంటి నిర్లక్ష్యం చెయ్యమని దానికి ఈ రోజు నలభై లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెయ్యడమే సాక్ష్యం అని అన్నారు, ప్రతీ రోజు అభివృద్ధిలో భాగస్వామ్యం కావడమే మా దినచర్య అని తెలియజేశారు.కాలని వాసులందరు సహకరించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు,డివిజన్ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,కాలనీ ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో జక్క రవి యాదవ్

**తొలి అక్షరం/డిసెంబర్ 6 చెన్నారావుపేట్ :**మండలం కేంద్రంలోని జల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న పింగిలి ఇంద్రమ్మ ఇటీవల చనిపోవడం జరిగింది వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుమారుడు పింగిలి రజనీకర్ రెడ్డి ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ 10 వ వార్డ్ అభ్యర్థి జక్క రవి యాదవ్ ఇరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెట్ట శైలజ రాజుకు ప్రజా ఆశీర్వాదం అవసరం

● భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వీర్ల శంకర్ పిలుపు







**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 06:** నందిగామ మండలం మోత్కుగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెట్ట శైలజ రాజుకు ప్రజలు ఐక్యంగా అండగా నిలిచి, కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వీర్ల శంకర్ పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా శనివారం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శంకర్, స్థానికులతో మాట్లాడి, గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలు నేరుగా తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజల జీవన విధానాన్ని గణనీయంగా మార్చాయని పేర్కొన్నారు.గృహజ్యోతి, ఉచిత బస్ ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో ప్రజా సంక్షేమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ప్రజానుకూల పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.గ్రామస్తుల సమస్యలు గురించి మాట్లాడిన ఎమ్మెల్యే... మోత్కుగూడలోని సీసీ రోడ్లు, వీధి లైట్లు, అండర్ డ్రైనేజ్ వ్యవస్థ, నీటి సమస్యలు వంటి అంశాలు తమ దృష్టికి వచ్చాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.మీరు ఓటు వేయడం మీ బాధ్యత%ొా% అభివృద్ధి చేసి చూపడం శైలజ రాజు బాధ్యతని ఆయన స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారానికి తాను పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రతి ఓటూ కాంగ్రెస్‌కు బలం, ప్రజలకు భవిష్యత్తని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి గ్రామ అభివృద్ధికి ఓటు ద్వారా సహకారం అందించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి జట్ట శైలజ రాజు మాట్లాడుతూ.... ప్రజా సేవ చేసేందుకు అంకితభావంతో మీ ముందుకు వచ్చానని, తనపై పెట్టుకున్న విశ్వాసాన్ని ఒమ్ము చేయబోనని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు.అదేవిధంగా ఆడబిడ్డ పుడితే ఫిక్స్ డిపాజిట్ రూ.5016, పింఛన్ పొందని వృద్ధులకు ప్రతినెల 500 చొప్పున, ప్రభుత్వ ఉద్యోగులకు మరియు ఉన్నత చదువుల శిక్షణ కోసం ఆర్థిక చేయుట, సాంకేతిక వృత్తి విద్య నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన యువతకు ఆర్థిక ప్రోత్సాహం, ప్రతి సంవత్సరానికి మూడుసార్లు హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునర్ ప్రారంభిస్తాను, గ్రామంలో రైతు సదస్సు ఏర్పాటు చేసి రైతుల అభివృద్ధికి తోడ్పాటు వ్యక్తిగత పథకాలను అమలయ్యేలా చూస్తానని ప్రజా సమక్షంలో పేర్కొన్నారు. స్థానిక నాయకులు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప, స్వామియే శరణమయ్యప్ప

- పడిపూజ కార్యక్రమం .. గంగపురి రాజేశ్వరి - చంద్రమౌళి గౌడ్ గురు స్వామి.





**తొలిఅక్షరం/నెక్కొండ డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పుల్ గ్రామంలో గంగపురి రాజేశ్వరి చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని పులి శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి 22వ పడి, బూరుగు శ్రీనివాస్ గౌడ్ వారి దివ్యకరముల చే పూజా నిర్వహించడం జరిగింది.కని,విని ఎరుగని రీతిలో నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోలు గ్రామంలో 30 మంది గురు, కన్నె,గదా స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముకీ ధూప,దీప నైవేద్య,పంచామృతాలతో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . గురు స్వాములు, కన్నె స్వాములు,అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పడపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పులి శ్రీనివాస్ గౌడ్ , గూగులోత్ శేఖర్ స్వామి, బొడ్డుపల్లి సమ్మయ్య స్వామి, గంగపురి చంద్రమౌళి స్వామి కుటుంబ సభ్యులు, బానోతు రవి స్వామి, శ్రీకాంత్ స్వామి, సుధాకర్ స్వామి,బూరుగు శ్రీనివాస్ స్వామి, శ్రీరంగం సంపత్ స్వామి గౌడ్, గ్రామంలోని చిన్న, పెద్దలు తదితరులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## వెల్లంకి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/ రామన్నపేట డిసెంబర్ 6:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళి అర్పించడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ అందరికీ ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు అణవారిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు అందరికీ సమాన హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య, ఉపాధ్యక్షులు తలారి శేఖర్ , ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి ,సహాయ కార్యదర్శులు జింక లింగయ్య, చెన్ని స్వామి కమిటీ సభ్యులు కోరబోయిన నరసింహ, సండ్ల గణేష్,గూని రాజు,కుల పెద్దలు యువకులు గ్రామస్తులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెక్కొండ లో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి. రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష?,రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మేరాబోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి చల్లా పాపిరెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, మెరుగు విజయ్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, కక్కెర్ల నాగయ్య ఇదునూరి ప్రభాకర్ గంధం సుధాకర్, రామరాపు రాము, లైశెట్టి వినయ్, బత్తుల సుబ్బారెడ్డి,ముప్పా వెంకటేశ్వర్ రెడ్డి మోట%శీ% కిట్టు,గట్ల వరుణ్ ఇటికల సంజీవ, దుర్గల అశోక్ జెండా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటును అమ్మకండి ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

**సిసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి.**



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 6:** వరంగల్ జిల్లా మండల కేంద్రం నుండి గ్రామపంచాయతీ ఎన్నికలలో పౌరులు నిర్లిప్తతను వీడి ఓటు హక్కు వినియోగించుకోవాలని,ప్రలోభాలకు లొంగిపోకుండా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కన్స్యూమర్ కానెడేరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ )రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డిసిఐసి) జిల్లా కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, బెజ్జంకి ప్రభాకర్ కోరారు.నెక్కొండ మండలంలో శనివారం రెవెన్యూ, పోలీసు, ఉపాధ్యాయ వర్గాలతో కలిసి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు.నెక్కొండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రవి, నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విలువలకు కట్టుబడిన వ్యక్తులకు పట్టం కట్టాలని, సర్పంచ్, వార్డు మెంబర్లు ఎవరు నచ్చకపోయినా ఓటు వేయకుండా ఇంటివద్ద ఉండిపోరాదని , ఖచ్చితంగా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి 'నోటా' కైనా తమ ఓటు వేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ప్రతినిధులు బోయిని వెంకటస్వామి ,మైస వసంత, ఉపాధ్యా యులు భూలక్ష్మి దయాకర్ రమేష్ నూరజ్ ,శ్రీనివాసచారి, అంగన్వాడీ టీచర్లు సుజాత,సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం స్వర్ణకారుల సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ ,బిజెపి చేసిన ప్రేరేపిత హత్యనే: బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి

**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 06:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బీసీ సంఘం ,ఎస్సీ సంఘం, మాల మహానాడు ,స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి ఈశ్వరాచారి వృత్తిపై రహదారి పై రాష్ట్ర నిర్మించడం జరిగినది సాయి ఈశ్వర చారి వృత్తి బీసీలకు 42 శాతం బీసీలకు ఉద్యోగాలు రాజకీయ విద్యకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ గారు కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చి మడమతిప్పిన దాని గురించి అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు 42 శాతం పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్ చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ బిజెపి పార్టీల నిర్లక్ష్య కారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపనతో కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగినది కాలిన తర్వాత అక్కడ స్థానికులు గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగినది నిన్న సాయంత్రం నాలుగు గంటలకు సాయి ఈశ్వర్ మరణించడం జరిగినది ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామచందర్ అంజలి మాట్లాడుతూ సబండ జాతిలలో ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి మాట్లాడుతూ అదేవిధంగా వలిగొండ మండల మాజీ జడ్పిటిసి మొగోల్ల శ్రీనివాస్ మరియు పల్సర్ రమేష్ మాట్లాడుతూ సాయి ఈశ్వర్ మృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి, సిపిఎం జిల్లా నాయకులు గర్దర్సు నరసింహ ,టిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసచారి, నానచర్ల రమేష్, లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజ్యాంగపరంగా మేమె ఎంతో మాకంతా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పబ్బు స్వామి, దాసోజు విఠలాచారి, సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు, శ్రీనివాస చారి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు



# సేవే నా రాజకీయానికి పునాది

- నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధిని కాగితాల మీద కాదు
- ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా
- నీర్నెముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి



**తొలిఅక్షరం/రామన్నపేట డిసెంబర్ 6:** గ్రామం సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని నీర్నెముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు తీర్చేందుకు పగలు రేయి తేడా లేకుండా కష్టపడతానని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం, ప్రతి కుటుంబం అభి వృద్ధే అసలు ధ్యేయమనీ కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీర్నెముల గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా అని,ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతా" అని తెలిపారు. యువత, మహిళలకు ప్రత్యేక ప్రణాళికలు ఉపాధినైపుణ్య శిక్షణలు అందచేయనున్న గోపాల్ రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయక బృందాల బలోపేతం, వృద్ధులు, రైతులకు సకాలంలో ప్రభుత్వం పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారని, నమ్మకం "సేవే నా రాజకీయానికి పునాది" అని కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. తనను ఆశీర్వదిస్తే, అభివృద్ధిని కాగితాల మీదకాదు... ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా" అని కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రజల్ని కోరారు.

# యువతకు అవకాశం ఇవ్వండి

- ఈదులపల్లి అభివృద్ధిని కలిసి చేసుకుందాం • గ్రామ 5వ వార్డు నంబర్ అభ్యర్థిగా దేవుని అభిషేక్





**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 06:** ఈదులపల్లి గ్రామపంచాయతీ 5వ వార్డు అభ్యర్థిగా దేవుని అభిషేక్ భారీ ఎత్తున ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ, యువత అభివృద్ధి గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు.గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేయండి.మన గ్రామంలో మార్పు సాధిద్దామని అభిషేక్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.శనివారం ఈదులపల్లి గ్రామంలో భారీగా నిర్వహించిన ప్రచారంలో యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేక్‌కు మద్దతు తెలిపారు.అభిషేక్ మాట్లాడుతూ...యువతకు ఒక అవకాశం ఇస్తే గ్రామం ఎలా మారుతుందో చూపిస్తాను. చదువుకున్న వారు ముందుకు రావాలి.చదువుకున్న సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నన్ను మీ గడపదాటి ఆశీర్వదించండని చెప్పారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమల్లో ఈదులపల్లి గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తున్నాను.పరిశ్రమల యజమానులతో చర్చలు జరిపి మన యువతకు ఉపాధి కల్పించడం నా ప్రధాన లక్ష్యమని హామీ ఇచ్చారు.గ్రామంలో ఉన్న సమస్యలు వీధి దీపాలు, కాలువలు, రహదారులు, శుద్ధి నీటి సమస్యలు, హరితహారం, యువతకు క్రీడాసౌకర్యాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని అభిషేక్ తెలిపారు.మీ ఒక్క ఓటు నాకు బాధ్యత.ఆ బాధ్యతను ప్రజాసేవగా మలచడం నా కర్తవ్యం.ఈసారి చదువుకున్న యువతకు అవకాశం ఇవ్వండని ఆయన ప్రజలను కోరారు.

# ఐజేయూ నేతలను సత్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు



**తొలి అక్షరం/హనుమకొండ:**నూతనంగా ఎన్నికైన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు,వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సత్కరించారు.గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టులు గడ్డం రాజిరెడ్డి,వల్లాల వెంకటరమణ,తోట సుధాకర్,సంగోజు రవి,TUWJ-IJU వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీరాం రాంచందర్,మట్ట దుర్గాప్రసాద్ లను శాలువాలతో సత్కరించి మెమోంటో లు అందించి సన్మానించారు. యూనియన్ కు విశేష సేవలందించి నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పదవీకాలం పూర్తి చేసుకున్న నల్లాల బుచ్చిరెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు,బొల్లారం సదయ్యలు మాట్లాడుతూయూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న నేతలకు పదవులు రావటం అభినందనీయమని అన్నారు. ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే విరహత్ అలీ, రాంనారాయణ నాయకత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం కోసం పనిచేస్తున్న యూనియన్ TUWJ-IJU మాత్రమేనని అన్నారు. క్లబ్ లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బొల్ల అమర్,ఉపాధ్యక్షుడు కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్,కార్యవర్గ సభ్యులు ఎండీ నయీంపాషా,విజయరాజ్, ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నేతలు సోమనర్సయ్య,రాజేంద్రప్రసాద్,సంపత్ రావు,పాషా,తదితరులు పాల్గొన్నారు.

# కొండ వంశంలో రాజకీయ ప్రళయం

- రాజులకొత్తపల్లిలో ప్రతిధ్వనిస్తున్న ప్రజా నాడి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 6:** నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామం ఈసారి దేశంలోనే అరుదైన, అత్యంత ఉత్కంఠభరితమైన పోరాటానికి వేదికైంది. ఇక్కడ ప్రత్యర్థులు ఎవరంటేఇద్దరు కాదు, ఒకే , కుటుంబానికి చెందిన చిన్నాన్న పెదనాన్న కొడుకులు అన్నదమ్ములు! కేవలం ఒకే ఒక్క సర్పంచ్ కుర్చీ కోసం ఒకే రక్త సంబంధం నుంచి వచ్చిన అభ్యర్థులు హెూరాహెూరీగా తలపడుతుండటంతో, ఈ గ్రామ ఎన్నికలు కొత్త చరిత్రకు దారితీస్తున్నాయి. జెండాలు వేరు, కొండ కుటుంబానికి చెందిన ఈ సోదరులు, రాజకీయ అఖాతంలో పరస్పర శక్తులుగా విడిపోయారు:కొండ దామోదర్ రెడ్డి: హస్తం గుర్తుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి. కొండ జనార్దన్ రెడ్డి: కారు-కమలం చిహ్నం (టీఆర్ఎస్-బీజేపీ కూటమి)తో బరిలో ఉన్న అభ్యర్థి.చిన్నప్పటి నుంచి పక్కపక్కనే పెరిగిన ఈ సోదరులు, ఇప్పుడు తమ తమ పార్టీ జెండాలకు సారథులుగా మారి గ్రామంలో ప్రచారాన్ని వేడెక్కిస్తున్నారు. ఈ పోరు కేవలం అభ్యర్థుల మధ్య కాదు, ఒకే కుటుంబం నుంచి వచ్చిన ఆదరణ మరియు ప్రతిష్ఠల మధ్య జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సమరంగా మారింది.ప్రచారం: అడుగడుగునా పోటాపోటీరాజులకొత్తపల్లిలో ఉదయం నుంచి రాత్రి వరకు నిశ్శబ్దానికి తావు లేదు. "ఒక బృందం ఇంట్లోంచి బయటకు వస్తుంటే, మరో బృందం తలుపు తడుతోంది. అభ్యర్థులు ఇద్దరూ ఒకే రోజు, ఒకే వీధిలో పర్యటిస్తున్న సందర్భాలు లెక్కకు మించి ఉన్నాయి," అని ఒక స్థానిక వ్యాఖ్యాత తెలిపారు.వృద్ధుల ఆశీస్సులు, యువత నినాదాలుప్రతి అంశంలోనూ అన్నదమ్ములు ఇద్దరూ పోటాపోటీగా ఆదరణను దక్కించుకుంటున్నారు. కొన్ని చోట్ల, ఇద్దరు సోదరుల మద్దతుదారులు పక్కపక్కనే నిలబడి తమ తమ నాయకులకు జై కొట్టడం ఈ ఎన్నికల ఉద్రిక్తతకు పరాకాష్ట.ప్రజల నాడి: సందిగ్ధమే కీలకం!గ్రామస్తుల పరిస్థితి మరింత గందరగోళంగా ఉంది. ఇద్దరిపైనా ప్రజలకు అపారమైన అభిమానం ఉంది. కుటుంబ ప్రతిష్ఠ, వ్యక్తిగత సేవ, పలకరింపుఈ అంశాలన్నీ ఇద్దరికీ సమానంగా ఆదరణను తెచ్చిపెడుతున్నాయి. గ్రామంలో ఇప్పుడు వినిపిస్తున్న ఏకైక మాట: "కుర్చీ ఒక్కటే! ఇద్దరూ గెలిస్తే ఎంత బాగుండేది?"ప్రజల తీర్పు ఏ క్షణంలో ఎలా మారుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు. ఉదయం ఓటర్లు ఒకరి వైపు మొగ్గు చూపితే, సాయంత్రానికి మరొకరి ప్రభావం పెరగడం పరిపాటిగా మారింది. ఈ అపూర్వమైన పోరు ఫలితం ఎవరికి అనుకూలంగా వచ్చినా, కొండ సోదరుల యుద్ధం రాజులకొత్తపల్లి రాజకీయాల్లో నిస్సందేహంగా ఒక కొత్త మలుపును లిఖించబోతోంది.

# చిత్తలూరులో పదో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి జయమ్మ ఎన్నికల ప్రచారంలో అద్భుత స్పందన

- "అభివృద్ధి కోసం ఎదురు చూసిన రోజులు ముగిశాయి.. ఇప్పుడు పని చేసే సమయం!": శంకరయ్య




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 5:** శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారంలో ప్రజలు ఉప్పొంగిపోయారు. బీఆర్ఎస్ బలపరిచిన పదో వార్డు మెంబర్ అభ్యర్థి తేలు కుంట్ల జయమ్మ ప్రచారం ఊరంతా రాజకీయ అలజడిని రేకెత్తించింది. ఇంటింటికీ తిరిగిన జయమ్మకు గ్రామస్తులు అపారమైన ప్రేమ, ఆత్మీయత, విశ్వాసంతో స్వాగతం పలికారు.జయమ్మ ప్రచారం దాటిన ప్రతి వీధి పండుగలా మారింది. మహిళలు సకల హర్షాలతో ముందుకొచ్చి మద్దతు తెలపగా, యువత నినాదాలతో ఊరంతా కదిలింది. పెద్దలు ఆశీర్వాదాలు అందించగా, పిల్లలు కూడా ప్రచారాన్ని ఉత్సాహంగా వీక్షించారు.ప్రచార కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి శంకరయ్య మాట్లాడుతూ "మన పదో వార్డు రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, కాలువలు ఏ సమస్య అయినా ఇక బయటపడదు. అభివృద్ధిని మాటలుగా కాదుమీ ముందే జరిగే మార్పుగా చూపిస్తాం. అభివృద్ధి మా వాగ్దానం కాదు మా కర్తవ్యం!" అని నమ్మకం కలిగించారు.పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువజన బృందాలు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ప్రచారం విజయోత్సవంలా సాగింది.పదో వార్డులో జయమ్మకు వెల్లివిరిసిన అభిమానం చూస్తుంటే"ఓటర్ల తీర్పు ఇప్పటికే రాసేసుకున్నట్టే!" అన్న చర్చ గ్రామం నిండా మార్మోగుతోంది.

# రాజులకొత్తపల్లిలో ఎన్నికల సందడి

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి దామోదర్ రెడ్డి ప్రచారం జోరు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 6:** నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లిలో సర్పంచ్ ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండ దామోదర్ రెడ్డి ప్రచారం గ్రామానికి కొత్త ఊపును తెచ్చింది. తెల్లవారుజామున ప్రారంభమైన ప్రచారం సాయంత్రం వరకు సాగి గ్రామమంతా ఎన్నికల రంగులో నిండిపోయింది.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, గ్రామాభివృద్ధి కోసం తాను అమలు చేయబోయే కార్యక్రమాలను సరళంగా వివరించిన దామోదర్ రెడ్డికి గ్రామస్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. "అభివృద్ధి మాటల్లో కాదు%ొ% పనుల్లో కనిపించాలి" అనే ఆయన మాటలు పలువురికి ఆకట్టుకున్నాయి.యువత ప్రచారానికి ప్రధాన బలం గా నిలుస్తూ, బైక్ ర్యాలీలు%-%డోర్ టు డోర్ ప్రచారంతో గ్రామంలో ఉత్సాహాన్ని పెంచుతోంది. "మార్పు దామోదర్ రెడ్డితో మొదలవ్వాలి" అంటూ యువకులు నినాదాలు చేస్తూ అభ్యర్థికి ప్రజాదరణను మరింత పెంచుతున్నారు. మహిళలు, పెద్దలు కూడా అభ్యర్థిని ఆశీర్వదిస్తూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.గ్రామంలో కనిపిస్తున్న ఈ చైతన్యం చూస్తుంటే, కాంగ్రెస్ అభ్యర్థి పట్ల ప్రజల్లో మంచి అనుకూలత ఏర్పడిందని పార్టీ కార్యకర్తలు విశ్వాసంగా చెబుతున్నారు. "గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం%ొ% అందరి సహకారంతో మంచి మార్పు తీసుకువస్తాం" అని దామోదర్ రెడ్డి చెప్పడం గ్రామ రాజకీయ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చింది.

# ఆర్థిక బలం లేకున్నా..: గుండె ధైర్యం ఉన్న బీఎస్పీ అభ్యర్థి



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 6:** ప్రచారంలో భాగంగా మన యువ నాయకుడు నకిరేకంటి నరేష్ బి.ఎస్.పి మండల నాయకులు రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మన నరేష్ ఈరోజు ప్రచారంలో భాగంగా సీనియర్ నాయకులను అదేవిధంగా వివిధ హెూదాలో ఉన్నటువంటి నాయకులను ఉద్యోగస్తులను మర్యాదపూర్వకంగా కలిసి నాకు ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వమని అడగడం జరిగింది

# మా ఉసురు తగిలింది.. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బాధితుల సంబురాలు

- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బాణా సంచా పేల్చిన రైతులు



**తొలి అక్షరం/హనుమకొండ:** తమ భూములకు సరైన పరిహారం అందజేయకుండా అడ్డుకున్న అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి మా ఉసురు తగిలిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని దామెరకు చెందిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. భూ పరిహారం విషయంలో తమ వినతిని కనీసం పట్టించుకోలేదన్నారు. ఇన్ని రోజులకు తమ ఉసురు తగిలిందని గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు పేర్కొన్నారు. ఇలాంటి అవినీతి అధికారులు ఉండడం సమాజానికి మంచిది కాదన్నారు. అదనపు కలెక్టర్ స్థాయిలో ఉన్న వ్యక్తి ఈ రకమైన అవినీతికి పాల్పడుతూ ఏసీబీ అధికారులకు పట్టుబడడం సహించరాని నేరం అన్నారు.

# లింగగిరిలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**తొలి అక్షరం, డిసెంబర్ 6 చెన్నారావుపేట:** మండల కేంద్రంలోని స్థానిక లింగగిరి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా సత్కరించిన పలువురు నాయకులు. ఈ సందర్భంగా మాదారపు చరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో,మాంకాల యాదగిరి జిల్లా అధ్యక్షుడు మాదారపు మాణిక్యం ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి పూలమాలలు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ మాట్లాడుతూ. అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రస్తుత యువతరానికి ఆదర్శమని యువతరం తనని ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన విద్యను అలాగే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అలా పెంపొందించుకున్న నాడే సమాజంలో పేద ధనిక కుల,మత, బీద,ధనిక,విభేదం అనేది రూపుమాపగల శక్తిని కలిగి భారత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడుగా,అంబేద్కర్ పేరును చిరస్మరణీయంగా ఉంటుందని తెలియజేశారు అంతేకాకుండా. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని అంతటిని ప్రజల యొక్క శ్రేయస్సు కొరకు దళిత నిమ్న వర్గాల యొక్క అభివృద్ధి ఉన్నతి కొరకే అంకితం చేశాడని. అంతటి మహానయుడిని మన లింగగిరి గ్రామంలో విగ్రహ రూపంలో ఘన నివాళిని అర్పించడం జరిగిందని తెలియజేశాడు.భాగంగా జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, మాదారపు మాణిక్యం,కొంగర సూరయ్య,బర్ల ప్రవీణ్,మేడం కుమార్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షు, మాదార అరవింద్,మాదారపు రంజిత్ కుమార్, ఇసంపల్లి వీరస్వామి మాదారపు రఘు, మాదారపు యెనుష్, తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండ brs పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి.



**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 06:** mla కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో బారీగా చేరికలు చేరినవారిలో గాజుల మల్లేశం మంటిపల్లి బిక్షం అంబటి వెంకటేశం జినుకల నర్సింహ మామిడి దుర్గయ్య ఇంజమూరి ఆంజనేయులు మద్దెల ప్రభాకర్ దుంప సారయ్య మంటిపల్లి వెంకటేశం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఏర్పుల వెంకటేశం కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర రెడ్డి sk రసూల్ నరేష్ రెడ్డి పులిపలుపుల రాములు కాడిగళ్ళ రవి కా లింగయ్య ఇంజిమురి శివయ్య కాడిగళ్ళ రామనర్సింహ ఇంజిమురి శ్రీను ఏర్పుల యాదయ్య ఏనుగుల నర్సింహ పాల్గొన్నారు పార్టీలో చేరినవారు మాట్లాడుతూ సర్పంచ్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏర్పుల వెంకటేశం గారిని బారి మెజార్టీ తో గెలిపించకుంటాం అని తెలిపారు

## అంబేద్కర్ ఆశయాలు ఆచరించడమే నిజమైన నివాళి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 6:** అంబేద్కర్ ఆశయాలు ఆచరించడమే నిజమైన నివాళి అని వక్తలు కొనియాడారు.అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని స్థానిక కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా నీరుడు సామేలు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహశీల్దార్ రాజేశ్వరరావు, పురపాలక సంఘ కమిషనర్ రాజేశ్వర్. పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై సంఘవ రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పట్ల వీరన్న, సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుల గుగ్గిళ్ళ పీరయ్య, టిఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు వీరస్వామి, మాలమానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు కొండ్ర ఎల్లయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పైండ్ల యాకయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు నివాళులర్పించారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా చావరియా కరణ్ సింగ్ నేతృత్వంలో ఘన నివాళులు...



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ డిసెంబర్ 6:** 2025 డిసెంబర్ 6న డాక్టర్ బాబాసాహెబ్ రాంబెడ్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలోని వలపల్లి మనీదీప కంప్లెక్స్‌లో నివాళులు అర్పణ చేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ అడ్వకేట్ పెండ్యాల అంజయ్య, కనకం రామకృష్ణ పాల్గొన్నారు. అఖిల భారత వాల్మీకి మహా పంచాయతీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చావరియా కరణ్ సింగ్ నేతృత్వంలో ఈ వేడుక ఘనంగా నిర్వహించబడింది. వాల్మీకినగర్, కరీంనగర్ ప్రతినిధులు కూడా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు వినయపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటించారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.అంబేద్కర్

**● అంబేద్కర్ పోరాటమే రాజ్యాంగ మూలం ● దశాబ్దాలు గడుస్తున్నా రాజ్యాంగ ఫలాలు అందని వర్గాలు ● బేడ(బుడగ)జంగం కులస్తులకు రాజ్యాంగ ఫలాలు అందాలి ● రిజర్వేషన్ల అమలుపై సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ ● ఎన్ బీబీజెర్పీస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం), డిసెంబర్6:** భారత రాజ్యాంగ నిర్మాతగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని సాంబ పస్తం అన్నారు.శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రం వద్ద నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు ఆదేశాల మేరకు సాంబ పస్తం అధ్యక్షతన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబ మాట్లాడుతూ.... సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలు అందాలని సాంబ ఉద్ఘాటించారు.దశాబ్దాలు గడుస్తున్నా రాజ్యాంగం కల్పించిన ఫలాలను పూర్తిస్థాయిలో అందుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వర్గాలలో బేడ (బుడగ)జంగం కులస్తులు ఒకరు అని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం కేవలం రిజర్వేషన్ కల్పించడం కాదు అని అది అట్టడుగున ఉన్న వారికి అత్యంత వేగంగా సమర్థవంతంగా చేరడం అని గుర్తుచేశారు. బేడ(బుడగ)జంగం కులం విషయంలో జరుగుతున్న అన్యాయం,రాజ్యాంగ ఫలాలు అందడంలో ఉన్న లోపాలను స్పష్టంగా ఎత్తిచూపుతోంది అని అన్నారు.సామాజిక న్యాయం అంటే బలవంతులకు కాదు బలహీనులకు మాత్రమే అవసరం అన్నది అంబేద్కర్ సిద్ధాంతం అని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బేడ(బుడగ)జంగం కులస్తుల సంఖ్య వారి ఆర్థిక స్థితిగతులు,రిజర్వేషన్ ప్రయోజనాలు పొందిన శాతంపై సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మనం కేవలం ఆయన చిత్రపటాలకు దండలు వేయడమే కాకుండా ఆయన ఆశయాలను నిజం చేయాలనీ పిలుపునిచ్చారు.దశాబ్దాలుగా పోరాడుతున్న బేడ(బుడగ)జంగం కులస్తుల నిరుపేద వర్గాలకు రాజ్యాంగబద్ధంగా అందాల్సిన హక్కులను అందించడం ద్వారానే, అంబేద్కర్ స్ఫూర్తిని నిజంగా నిలబెట్టినట్టు అవుతుందిఅని సాంబ పేర్కొన్నారు.వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య,తెలంగాణ స్టేట్ ప్రచారకర కన్వీనర్ తుర్పాటి పున్నం వెంకన్న,తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నిడిగొండ రంగ,తొర్రూర్ చైల్డ్ ప్రొడక్షన్ అధ్యక్షుడు అల్లం శీను,మహారాష్ట్ర నాసిక్ జిల్లా అధ్యక్షుడు తుర్పాటి శీను, దాట్ల సహకార్యదర్శి నర్కుటి రాములు, తొర్రూర్ డివిజన్ కమిటీ నెంబర్ నర్కుటి మద్దయ్య, ఖమ్మం జిల్లా ఇన్చార్జి పేర్ల సంతోష్, బేడ (బుడగ) జంగం కులస్తులు తూర్పాటి రమేష్, గంధం సునీల్, తదితరులు పాల్గొన్నారు

# ఈశ్వర చారికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



**సాయి ఈశ్వర చారి బలిదానంతోనైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 6:** బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారనే ఆవేదనతో మనస్థాపం చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ సాయి ఈశ్వరచారి ఆత్మ బలిదానం చేసుకోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం,రాష్ట్ర స్వర?కార సంఘం రాష్ట్ర బులియన్ అసోసియేషన్ నాయకులు జక్కోజు కోటేశ్వర్ రావు పెందోట చక్రపాణి, డాక్టర్ పొడిచెట్టి విషు?వర్ధన్ తదితరులు ఆవేదన వ్యక్తం చేసారు.బీసీ రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వరా చారి ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం హనుమకొండ జిల్లా స్వర?కార సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ టైలర్ స్ట్రీట్ లో సంఘ ఉపాధ్యక్షులు కొత్తగట్టు వీరబ్రహ్మాచారి అధ్యక్షతన దివంగత సాయి ఈశ్వర చారికి నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు.ముందుగా నాయకులు సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించి నినాదాలు చేసారు.ఈ సందర్భంగా జక్కోజు కోటేశ్వర్ రావు చక్రపాణి, విషు?వర్ధన్,మాట్లాడుతూ నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి ప్రాణ త్యాగం చేసుకోగా నేడు బీసీ రిజర్వేశన్ల కోసం మరో విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ సాయి ఈశ్వర చారి బలిదానం చేసుకోవడం బాధాకరమన్నారు. సాయి ఈశ్వర చారి బలిదానంతోనైనా ప్రభుత్వాలు కండ్లు తెరిచి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేసారు.సాయి ఈశ్వరాచారి మ ృతికి కాంగ్రెస్, బిజెపి పార్టీలే నైతిక బాధ్యత వహించాలని,ఇది ముమ్మాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హత్యగానే బీసీ సమాజం పరిగణిస్తుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. సాయి ఈశ్వరాచారి మ ృతితోనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగం ద్వారా 9వ షెడ్యూల్లో చేర్పించి, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయాలన్నారు. సాయి ఈశ్వరాచారి ఆత్మ త్యాగంతోనైనా కాంగ్రెస్, బిజెపి పార్టీలలోని బీసీ నేతలంతా రాజీనామా చేయాలని కోరారు. సాయి ఈశ్వరాచారి మ ృతి పై అఖిలపక్ష పార్టీల వైఖరిని ప్రకటించాలన్నారు. బీసీ సమాజానికి రిజర్వేషన్లను కల్పించడం కోసం ఆత్మహుతి చేసుకున్న సాయి ఈశ్వరాచారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కటుకోజ్వల సత్యనారాయణ,స్వర?కార సంఘం నాయకులు, కార్యకర్తలు పానుగంటి రవీందర్, ఆసం రవి, మధు, శ్రీను, శ్రీధర్, మనోజ్ కుమార్, శ్రీనివాస్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదులపల్లిలో ఎమ్మెల్యే శంకర్ పర్యటన





**కాంగ్రెస్ అభ్యర్థి కమ్మరి భూలోకను బంపర్ మెజార్టీతో గెలిపించాలని పిలుపు**

**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 06:** నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం పర్యటించారు. గ్రామంలోని వీధులలో నడుచుకుంటూ ప్రజలతో సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. ఈ సందరరేగా గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్‌లో 22 ఇండ్లు ఇప్పటికే మంజూరు చేశామని ఎమ్మెల్యే గుర్తుచేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామంలో బస్సు సౌకర్యం, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, పింఛన్ల జాబితా, ఇందిరమ్మ ఇండ్ల కొరత, వీధి లైట్లు, మరియు ఇతర అభివ ృద్ధి అవసరాలు తమ ద ృష్టికి వచ్చాయని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రతి రోజు ఉదయం 10 గంటలకు బస్సు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.షాద్‌నగర్ నుంచి ఈదులపల్లి వరకు బీటీ రోడ్డు వేయిస్తాం. గ్రామానికి మరో 50 ఇండ్లు అవసరం అవి కూడా మంజూరు అయ్యేలా క ృషి చేస్తాం. మీ గ్రామాభివ ృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి మాట్లాడుతూ... రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్, రైతులకు సహాయ పథకాలు వంటి కార్యక్రమాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు.డబ్బులు, లంచాలు, ప్రలోభాలు చూసి మోసపోవద్దు,, అభివ ృద్ధి నిర్ధారించే నాయకుడిని ఎన్నుకోవాలని శంకర్ సూచించారు.ఈదులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కమ్మరి భూలోకను బంపర్ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న నాయకుడు గెలిచినప్పుడే అభివ ృద్ధి వేగంగా జరుగుతుంది. మీరు 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి భూలోకను గెలిపిస్తే గ్రామం అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందేలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గ్రామ పర్యటనలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత మహనీయ బాబా సాహెబ్ డా,,బీ ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- సామాజిక ఉద్యమ కారుడు నల్ల చంద్ర స్వామి మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి :** అసమానతలు, దురహంకారంపై అలుపెరుగని పోరాటం సాగించిన యోధుడువయోజనులందరికి ఓటు హక్కు ఉండాలని పోరాడి అందరికి ఓటు హక్కు ప్రసాధించిన మహనీయుడు డా,, బీ ఆర్ అంబేద్కర్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోమహనీయ బాబా సాహెబ్ డా,, బీ ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా సామాజిక ఉద్యమ కారుడు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో సొంతం కాదు. ఆయన అందరివాడు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు. వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు.. విధులను కూడా సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ఉండాలి.. ఎంత వేతనాలు ఏ ప్రకారం తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా వివరించారని 'బాబాసాహెబ్'గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వంతంత్ర భారత తొలి న్యాయ మంత్రి, జాతీయోద్యమంలో తొలి దళిత నేత, వృత్తి రీత్యా లాయరు, బౌద్ధుడు, తత్వవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్థికవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.బాల్యంలో అడుగడుగునా ఛీత్కారాలు, అవమానాలకు గురయి.. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషి, స్వీయప్రతిభతో ఎదిగి స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి పదవిని అలంకరించేస్థాయికి చేరుకున్నారు అని తన జీవితాంతం అణగారివర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు అంబేద్కర్ పాటుపడ్డారు. కొలంబియా వర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్థశాస్త్రంలో గౌరవ డాక్టరేట్లు, అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు.విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా పలు పాత్రలు పోషించారు. తరువాత జాతీయోద్యమంలోకి వచ్చారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేద్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి బాబాసాహెబ్ అందించిన భావనతో ఆర్బీఐ ఏర్పాటయ్యిందనిజీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేద్కర్.. బౌద్ధుడిగా మారారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ నిప్పు కణికలా జ్వలిస్తూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అటువంటి మహోన్నత వ్యక్తి వర్ధంతి అయినా మహా పరి నిర్వాన్ దివాస్ రోజున ఆయనను స్మరించుకోవడం ప్రతి ప్రజాస్వామిక వాది భాధ్యత అని అన్నారు.ఆ మహనీయుడు కలలు గన్న సమ సమాజ స్థాపనకు యస్సి, యస్ టీ, బీసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని అన్నారు.

# కొత్తవారికి అవకాశం ఇవ్వండి

## రాసుమల్ల గూడెం అభివృద్ధి దిశగా అడుగులు

## కత్తెర గుర్తుకు ఓటు వేసి దీవించండి

## సర్పంచ్ అభ్యర్థిగా శివరాం



**తొలి అక్షరం/ఫరూక్ నగర్,డిసెంబర్ 06:** స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాసుమల్ల గూడెంలో రాజకీయ వేడి చెలరేగుతోంది. గ్రామాన్ని సందర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారంలో పాల్గొని ప్రజలను ఆత్మీయంగా పలకరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామ అభివ ృద్ధి కావాలంటే కొత్తవారికి అవకాశం ఇవ్వాలి. పారదర్శక పరిపాలనకు, ప్రజల మధ్యకే వచ్చే నాయకత్వానికి ఇప్పుడు అవసరం ఎక్కువని పేర్కొన్నారు.కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి శివరాం భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే శంకర్, ఆయన సామర్థ్యాన్ని ప్రజల ముందుంచారు.శివరాం నాయక్ సమర్థవంతమైన నాయకుడు. సమస్యలను అర్థం చేసుకునే నిబద్ధత ఉన్న వ్యక్తి. గ్రామ అభివ ృద్ధి కోసం ధైర్యంగా ముందుకు వచ్చే నాయకత్వం ఆయనదని తెలిపారు.తాగునీటి సమస్యలు, రోడ్ల బాగోగులు, డ్రైనేజీ సమస్యలు, ప్రధాన రహదారి తదితర సమస్యలు నెలకొన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించి వాటి సమస్యలకు మార్గం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించే సేవలు అందేలా చూడటం మా బాధ్యత.ప్రజలు విశ్వసిస్తే అభివ ృద్ధి మరింత వేగంగా జరుగుతుందని అన్నారు.రాసుమల్ల గూడెం అభివ ృద్ధి కొత్త దిశగా నడవాలంటే కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలని ప్రజలే నిర?యించాలని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.గ్రామస్తులు కూడా ఎన్నికలలో మార్పు అవసరమని వ్యక్తం చేస్తూ ప్రచారానికి మంచి స్పందన చూపుతున్నారు.యువత, మహిళలు, రైతులు ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు.కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అధికార పార్టీ గెలిపిస్తే వేగవంతంగా అభివ ృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

# ఉంగరం గుర్తుకు ఓటేద్దాం... అభివృద్ధిని చాటుదాం..

## నాగులపల్లి సర్పంచ్ అభ్యర్థి నాళ్ళపూరం అరుంధతి వెంకటరెడ్డి పిలుపు





**తొలి అక్షరం/ఫరూక్ నగర్,డిసెంబర్ 06:** ఫరూక్ నగర్ నాగులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నాళ్ళపూరం అరుంధతి వెంకటరెడ్డి బరిలోకి దిగారు.విద్యావేత్తగా సమాజానికి సేవలందిస్తున్న ఆమె, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా అరుంధతి వెంకటరెడ్డి మాట్లాడుతూ... నాగులపల్లి గ్రామ ప్రజల అభివృద్ధి కోసం బాధ్యతతో ముందుకు వచ్చాను. పారదర్శక పరిపాలన, ప్రతి ఇంటికి చేరే సేవ, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల విస్తరణ నా ప్రధాన లక్ష్యాలు. విద్య, ఆరోగ్యం, పేద కుటుంబాల సంక్షేమం వంటి రంగాల్లో నాణ్యతతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాను. మీ ఆశీర్వాదం, మీ నమ్మకమే నాకు బలమని అన్నారు.అభ్యుదయ భావాలతో, ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను విని పరిష్కార మార్గాలు చూపుతూ ఆమె గ్రామ ప్రజల్లో మంచి ఆదరణను పొందిన నాయకురాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.గ్రామంలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించి, నాగులపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఎజెండా అని అరుంధతి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.మీ ఒక్క ఓటు గ్రామ అభివృద్ధికి మూలధనం. అభివృద్ధి దిశలో ముందుకు వెళ్లే నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, ప్రజాసేవతో మీ రుణం తీర్చుకుంటానని విశ్వాసం వ్యక్తం చేశారు.మీ ఓటు నాకొక పదవి మాత్రమే కాదు.ఒక బాధ్యత. నాగులపల్లి అభివృద్ధికి అంకితంగా పని చేస్తాను. ఓటు హక్కుతో దీవించండి.అభివృద్ధి నా బాధ్యత అంటూ ఆమె ప్రజలను అభ్యర్థించారు.నాగులపల్లి సర్పంచ్ అభ్యర్థి నాళ్ళపూరం అరుంధతి వెంకటరెడ్డి పిలుపునందిగామ మండలం నాగులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నాళ్ళపూరం అరుంధతి వెంకటరెడ్డి బరిలోకి దిగారు.విద్యావేత్తగా సమాజానికి సేవలందిస్తున్న ఆమె, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా అరుంధతి వెంకటరెడ్డి మాట్లాడుతూ...నాగులపల్లి గ్రామ ప్రజల అభివృద్ధి కోసం బాధ్యతతో ముందుకు వచ్చాను. పారదర్శక పరిపాలన, ప్రతి ఇంటికి చేరే సేవ, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల విస్తరణ నా ప్రధాన లక్ష్యాలు. విద్య, ఆరోగ్యం, పేద కుటుంబాల సంక్షేమం వంటి రంగాల్లో నాణ్యతతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాను. మీ ఆశీర్వాదం, మీ నమ్మకమే నాకు బలమని అన్నారు.అభ్యుదయ భావాలతో, ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను విని పరిష్కార మార్గాలు చూపుతూ ఆమె గ్రామ ప్రజల్లో మంచి ఆదరణను పొందిన నాయకురాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.గ్రామంలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించి, నాగులపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఎజెండా అని అరుంధతి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.మీ ఒక్క ఓటు గ్రామ అభివృద్ధికి మూలధనం. అభివృద్ధి దిశలో ముందుకు వెళ్లే నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, ప్రజాసేవతో మీ రుణం తీర్చుకుంటానని విశ్వాసం వ్యక్తం చేశారు.మీ ఓటు నాకొక పదవి మాత్రమే కాదు.ఒక బాధ్యత. నాగులపల్లి అభివృద్ధికి అంకితంగా పని చేస్తాను. ఓటు హక్కుతో దీవించండి.అభివృద్ధి నా బాధ్యత అంటూ ఆమె ప్రజలను అభ్యర్థించారు.

# చౌలపల్లి సర్పంచ్ అభ్యర్థిగా వడ్ల జంగయ్య

## ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం.... ప్రగతిని పరుగులు పెట్టిద్దాం



**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, డిసెంబర్ 06:** ఫరూఖ్ నగర్ మండలం చౌలపల్లి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ పదవికి వడ్ల జంగయ్య బరిలోకి దిగారు. మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి . ప్రగతి దిశగా పరుగులు పెట్టిస్తా అంటూ కార్యకర్తలు అభిమానులు పిలుపునిచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా తమని ప్రకటించడం హర్షనీయమని , కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని కళకళలాడేలా రూపురేఖలు మార్చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటు వేసి అభివ ృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.గ్రామాభివ ృద్ధిని నిజంగా ముందుకు తీసుకువెళ్లాలని ద ృఢ సంకల్పంతో పోటీలోకి దిగానని స్పష్టం చేశారు.గ్రామాల్లో రోడ్లు, శుద్ధి నీరు, డ్రైనేజీ, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు, గిరిజన పల్లెబాట సమస్యలను పరిష్కరిస్తామన్నారు.గ్రామంలో తాగునీటి సమస్యలు లేకుండా పక్కా ప్రణాళికతో పనిచేస్తామని హామీ.లోపాలున్న వీధులన్నీ మరమ్మతు చేస్తాం, ఎక్కడా చీకట్లు ఉండకుండా వీధి దీపాలు అమర్చుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులు తెచ్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.ప్రతి ఓటుకు విలువ చాటి చెప్పేలా గ్రామ రూపురేఖలు మార్చుతాను. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# బాలు గుర్తుకు ఓటేద్దాం...అభివృద్ధిని బలపరచుదాం

## నాగులపల్లిలో ప్రజాభిమానం సంతరించుకుంటున్న సర్పంచ్ అభ్యర్థి గడిగెల రజిత పాండు గౌడ్



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, డిసెంబర్ 06:** ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామ ప్రజలు అభివ ృద్ధి కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామంలో సమస్యలు ఎన్నో ఉన్నా, స్వరమేలేని వాతావరణం ఎక్కువగా కనిపిస్తోంది. గ్రామానికి మార్పు, ముందడుగు, మాట ఇచ్చి నిలబడే నాయకత్వం అవసరమని ప్రజల మనసుల్లో ఆ ఆశ బలంగా నిండి ఉంది.అలాంటి సమయంలో ప్రజల్లో నూతన నమ్మకాన్ని నింపుతున్న పేరు గడిగెల రజిత పాండు గౌడ్.గ్రామస్తులతో కలిసి నడుస్తూ, వారి సమస్యలు వింటూ, పరిష్కారాల దిశగా కట్టుబడి ఉన్న నాయకురాలిగా ఆమె ఎదుగుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు సేకరించడం, వారి బాధలు తెలుసుకోవడం, అభివ ృద్ధి పథకాలను వివరించడంలో రజిత ముందంజలో నిలుస్తున్నారు.**బాలు గుర్తు... మీ భవిష్యత్తు** గాడిగెల రజిత పాండు గౌడ్ మాట్లాడుతూ... మీ ఒక్క ఓటు. మీ గ్రామ అభివ ృద్ధికి బలం. బాలు గుర్తు అంటే అభివ ృద్ధి, మార్పు, మాట నిలబెట్టడం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల కొరత, సీసీ రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, వీధి లైట్లు, యువతకు అవకాశాలు, మహిళలకు సహాయ కార్యక్రమాలు ఈ ప్రతి అంశాన్ని ఆమె ప్రత్యేకంగా గుర్తించి, వాటి పరిష్కారం కోసం పూర్తి స్థాయి ప్రణాళికను ప్రజల ముందుకు తీసుకువస్తున్నారు. ప్రజల్లో పెరుగుతున్న నమ్మకంగ్రామంలో పర్యటించినప్పుడు మహిళలు, వ ృద్ధులు, యువత అందరూ ఆమెకు తమ సమస్యలు చెబుతుంటే, ఆమె ఆప్యాయంగా విని, ఎలా పరిష్కరించవచ్చో వెంటనే చెప్పే తీరు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. మా రజిత గెలిస్తే%ూ% మా గ్రామం మారుతుందనే నమ్మకం గ్రామం నలువైపులా వినిపిస్తోంది.**నిరంతర సేవ... నిర్ధారిత అభివృద్ధి** సర్పంచ్‌గా గడిగేల రజితను ఎన్నుకుంటే, గ్రామంలో సీసీ రోడ్ల పూర్తి కల్పన, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం, నిరంతర తాగునీటి సరఫరా, ప్రతి




వీధిలో స్ట్రీట్ లైట్లు, మహిళలకు–యువతకు అభివ ృద్ధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల సమగ్ర అమలు ఇవి ప్రాధాన్యతగా తీసుకుంటానని ఆమె హామీ ఇస్తున్నారు. మీ ఓటు.. మీ గ్రామ భవిష్యత్తు సర్పంచ్ అభ్యర్థి గడిగేల రజిత పాండు గౌడ్ బంపర్ మెజార్టీతో గెలుపొందాలని, గ్రామా భివ ృద్ధికి ప్రజలు కలసి రావాలని ఆమె పిలుపు ఇచ్చారు.బాలు గుర్తుకు ఓటేద్దాం.అభివ ృద్ధిని బలపరచుదాం.నాగులపల్లిని కొత్త దిశగా తీసుకెళుదాం.ఈ కార్యక్రమంలో కార్యకర్త లు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బేతమల్లే చంద్రయ్య

**- ఇనుగుర్తి అభివృద్ధికి నిజమైన మార్గదర్శి**

**ప్రజల బ్రహ్మరథం, శంకర్ నాయక్-రాకేష్ రెడ్డి పర్యటనకు ఘన స్వాగతం**

**రైతు బంధు, భరోసా పథకాలను గుర్తుచేసి ఇంటింటా ప్రచారం,**

**ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేయమని నినాదాలు**





**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 6:** ఇనుగుర్తి కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల వేడి శిఖరానికి చేరింది. గ్రామస్తులు "బేతమల్ల చంద్రయ్య గెలిస్తేనే ఇనుగుర్తి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని నినాదాలతో బ ృహత్తర బ్రహ్మరథం పట్టారు.పర్యటనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డికు ప్రజలు ఉత్సాహపూరిత స్వాగతం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చలేక మోసపోయిందని, మహిళలకు ఇస్తున్న ఇంద్రమ్మ చీరల పంపిణీలో పెద్ద కుంభకోణం జరిగినట్లు నేతలు మండిపడ్డారు.అలాగే, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిన కేసీఆర్ గారి నాయకత్వంలో వచ్చిన రైతు బంధు, భరోసా పథకాలు, మరియు రైతుల సంక్షేమ కార్యక్రమాలు గుర్తుచేశారు. ఈ ప్రకారం, ఇంటింటా ప్రచారం, ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేయమని నినాదాలతో బేతమల్ల చంద్రయ్యకు భారీ మెజారిటీ సాధించాలన్న ఉత్సాహం గ్రామంలో స్పష్టంగా కనిపించింది.

# సర్పంచ్ పోరాట స్ఫూర్తికి శరాఘాతం! రెబల్ దూర్ యాకయ్య హఠాత్ నిర్ణయం... కాంగ్రెస్ చేరిక

- **గ్రామంలో నిప్పులు చెరుగుతున్న యువత: "మా ఆశలను అమ్ముకున్నారా?" పోరాట యోధుడిపై ఆగ్రహావేశాలు.**
- **ప్రాణ హానా? ధన బలానికా? గెలుపు గుర్రం కాంగ్రెస్ వైపు ఎందుకు మళ్లింది? నరసింహులపేటలో ఉత్కంఠ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 6:** నరసింహులపేట గ్రామ పంచాయితీ ఎన్నికల వాతావరణం అనూహ్య మలుపు తిరిగింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా, రెబల్‌గా నామినేషన్ వేసి, గ్రామస్తుల మద్దతును కూడగట్టిన దూర్ యాకయ్య.. చివరి నిమిషంలో పోరాటాన్ని విరమించుకోవడం గ్రామంలో పెద్ద చర్చకు దారితీసింది.గతంలో ప్రజలకు వైద్య సేవలు అందించి, వారి మన్ననలు పొందిన యాకయ్య, "ప్రజల కోసం నిలబడతా, ఇచ్చిన హామీల కోసం ప్రాణాలొడ్డి పోరాడతా" అంటూ గొప్ప పోరాట సూర్తేని చూపించారు. అతని ధైర్యాన్ని చూసి యువత ఉప్పొంగిపోయింది, వృద్ధులు ఆశీర్వదించారు. కానీ, తన నామినేషన్ విత్‌డ్రా చేసుకుని యాకయ్య తీసుకున్న సంచలన నిర్ణయం యావత్ గ్రామాన్ని షాక్‌కు గురి చేసింది.అసలు ఈ అనూహ్య మార్పు వెనుక ఏం జరిగింది? బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నిలిచిన ఈ పోరాట యోధుడిని కాంగ్రెస్ నేతలు 'సీన్ కట్' చేశారనే ప్రచారం నరసింహులపేటలో జోరుగా సాగుతోంది. **కాంగ్రెస్ కండువా కప్పుకున్న యాకయ్య** అధికార పార్టీపై పోరాటం చేస్తానని ప్రకటించిన రెబల్ అభ్యర్థి దూర్ యాకయ్య.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి ను కల రమేష్, దేవస్థానం చైర్మన్ వేముల జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గౌని యాదగిరి శ్రీను గోపి ల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎన్నికల బరి నుంచి తప్పుకుని, నేరుగా ప్రత్యర్థి గూటికి చేరడంతో గ్రామంలో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది.**డబ్బు కోసమేనా? బెదిరింపుల భయమా?** ఈ చేరిక వెనుక భారీ డబ్బు ఆఫర్ ఉందా? లేక ఎన్నికల బరిలో నుంచి తప్పుకోకపోతే ప్రాణ హాని తప్పదంటూ బెదిరింపులకు గురి చేశారా? అనే కోణంలో గ్రామ ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళల మధ్య భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. "ఇన్ని హామీలు ఇచ్చి, పోరాట సూర్తే చూపించిన వ్యక్తి, చివరికి సొంత లాభం కోసం పార్టీ మారిపోయాడా?" అని యువత నిప్పులు చెరుగుతోంది.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**తొలి అక్షరం/హన్మకొండ, డిసెంబర్ 06:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా ప్రశాంతమైన వాతావరణం నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కాజీపేట ఏసీపీ కార్యాలయంలో తనిఖీ చేశారు. శనివారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్పెషల్ గ్రేవ్, ఎస్టీ, ఎస్సీ, పెండింగ్ కేసులతో పాటు, కార్యాలయం సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. చివరగా కాజిపేట్ కాజీపేట డివిజన్ పోలీస్ అధికారులతో సిపి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించే వారిపై అలసత్వం వహించద్దని వరంగల్ సిపి అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, కాజీపేట ఏసీబీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు పుల్యాల కిషన్, సుధాకర్ రెడ్డి, చేరాలు, శ్రీధర్ రావు, పులి రమేష్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డ్స్ సేవలు ప్రశంసనీయం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**తొలి అక్షరం/హన్మకొండ,డిసెంబర్ 06:** శాంతి భద్రతల పరిరక్షణ లో హెూంగార్డ్స్ అందిస్తూ సేవలు ప్రశంసనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. శనివారం పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ నిర్వహించిన పరేడ్ ఆహ్వానితులతో పాటు పోలీస్ అధికారులకు అకర్షణగా నిలిచింది. అనంతరం విధి నిర్వహణలో రాణించిన హెూంగార్డ్స్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ప్రశంస పత్రాలను అందజేయడంతో పాటు, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని అధికారులు నిర్వహించిన క్రీడల్లో రాణించిన హెూంగార్డ్సు సీపీ బహుమతి ప్రధానం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ హెూంగార్డ్స్ న్ను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ముందుగా హెూంగార్డ్స్ సిబ్బంది ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హెూంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, మీ సేవలను మరువమని, ముఖ్యంగా హెూంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలకు తగ్గట్లుగానే హెూంగార్డ్స్ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవ చూపిస్తోందని దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయబడుతున్నాయని వీటిని ప్రతి ఒక్క హెూంగార్డ్ సద్వినియోగం చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో హెూంగార్డ్ సిబ్బంది అత్యధిక గౌరవ వేతనం అందించడంతో పాటు, ట్రాఫిక్ పోలీసులతో సమానంగా ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహించే హెూంగార్డ్స్ కు 30శాతం అదనపు వేతనం, పరేడ్ అలవెన్సు వంద రూపాయల నుండి రెండు వందల రూపాయలకు పెంచడం జరిగిందని, వీటితో పాటు ఉలన్ జాకేట్లు, రెన్కోట్స్ అందించబడ్డాయని ప్రధానంగా హెూంగార్డ్స్ ఉచిత వైద్య సదుపాయం కల్పన కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్య క్రమములో డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు అభివృద్ధిలో భాగస్వామ్యం కావడమే మా దినచర్య

- **సిసి రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**





**తొలి అక్షరం/హన్మకొండ,డిసెంబర్ 06:** అభివృద్ధి పనుల్లో భాగంగ శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 31 వ డివిజన్ హంటర్ రోడ్ మహేంద్ర షోరూం వద్దగల కాలనీలో సిసి రోడ్లు మరియు సిసి డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు నియోజక వర్గంలోని ప్రతి వాడా ప్రతి గల్లి అభివృద్ధి చేసే విషయంలో కట్టుబడి ఉన్నామని అన్నారు,గతంలో ఏ ఎమ్మెల్యే ఈ వాడల కు వచ్చిన దాఖలాలు లేవని ఎవ్వరు ఇక్కడి ప్రజలను పట్టించుకోలేదని అన్నారు.ప్రజా పాలనలో అభివృద్ధి విషయంలో మేము అలాంటి నిర్లక్ష్యం చెయ్యమని దానికి ఈ రోజు నలభై లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెయ్యడమే సాక్ష్యం అని అన్నారు. ప్రతీ రోజు అభివృద్ధిలో భాగస్వామ్యం కావడమే మా దినచర్య అని తెలియజేశారు, కాలని వాసులందరు సహకరించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుముడ వెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కర్ర నారాయణరెడ్డి, ముఖ్య సలహాదారులు కరిమిండ్ల లింగారావు, దుగ్యాల రవీందర్రావు, సాయిని ప్రసాద్, గుండా సంతోష్, సంకినేని ధర్మారావు, మిట్ట పెల్లి వేణుగోపాల్ రావు, నెల్లుట్ల నరసింహారావు, రాముల విష్ణు, భూక్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధే నన్ను గెలిపిస్తుంది

**ప్రజలు సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తా..**

**మాజీ సర్పంచ్ అంకిరెడ్డి అనూష వెంకటరెడ్డి**





**తొలి అక్షరం/కల్లూరు, డిసెంబర్ 6 :** గతంలో సర్పంచ్ గా ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పేరువంచ గ్రామాన్ని మునిపెన్నడు జరగని అభివృద్ధిని చేసి చూపించానని మరొకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధికి కేరాఫ్ పేరువంచను తీర్చిదిద్దుతానని ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంకిరెడ్డి అనూష వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అభివృద్దే నా ఆయుధంగా స్థానికుల అభిష్టానం మేరకు మరోసారి సర్పంచ్ గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తాను సర్పంచ్ గా పనిచేసినప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేశారు. గ్రామంలో అంతర్గత రోడ్లకు లోతట్టు ప్రాంతాలకు ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు 20వేల ట్రిప్పులు గ్రావెల్ తోలించానని అన్నారు. గ్రామంలో అవసరాన్ని బట్టి రెండు కోట్ల యాభై లక్షల సింగరేణి, సిడిపి, ఎంపీ లాండ్స్, డి ఎం ఎఫ్ టి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు నిర్మించానని, 20 లక్షలరూపాయలతో వైకుంఠధామం నిర్మించి ఫెన్సింగ్, సోలార్ ఏర్పాటు చేసి గ్రావెల్ తోలించానని అన్నారు. తన ఖర్చులు తగ్గించుకొని పంచాయతీ అవసరాలకు 10 లక్షల రూపాయలతో ట్రాక్టర్ కొనుగోలు చేసి వాటితో పాటు ట్రక్కు, ట్యాంకర్, డోజర్ తీసుకున్నానని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు 10 లక్షలు హెచ్చించానని ఆరు లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో గ్రామస్తులకు కోటి రూపాయలు దాకా సీఎం రిలీఫ్ పండు చెక్కులు ఇప్పించానని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ దాదాపు 6వేల మీటర్లు పొడవున రెండుసార్లు సైడ్ డ్రైనేజీలు పూడిక తీపించానని అన్నారు. 25 లక్షలతో కమ్యూనిటీ హాల్ లైబ్రరీ నిర్మాణం చేయించానని ప్రభుత్వ స్కూళ్లలో వాటర్ ట్యాంకులు నిర్మించానని తెలిపారు. కరోనా సమయంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, పాలకవర్గ సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సుమారు 12 వందల మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశానని తెలిపారు. తనకు సొసైటీ చైర్మన్ పదవి అవకాశమున్నప్పటికీ రైతుల శ్రేయస్సు కోసం పదవిని వ్యాపారాన్ని సైతం వదులుకొని గ్రామంలో మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించానని అన్నారు. గ్రామంలో ప్రజల అవసరా లకు అనుగుణంగా పనిచేశానని అన్నారు. 2019 జనవరి 25న జరిగిన ఎన్నికల్లో 332 ఓట్లు ఆధిక్యత ను అందించి సర్పంచ్‌గా నిలబెట్టినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉన్నానని అదే విశ్వాసంతో మరొకసా రి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు అండగా నిలబడతానని అన్నారు.

# సర్పంచ్ గా అవకాశమిస్తే గ్రామాభివృద్ధి చేస్తా..: సర్పంచ్ అభ్యర్థి వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి





**తొలి అక్షరం/కల్లూరు, డిసెంబర్ 6 :** పోటీ పడడమంటే అభివృద్ధి కోసం పడాలి కానీ అవసరమైన వ్యవహారాల కోసం కాకూడదని మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం పంచాయతీ నందు సర్పంచ్ బరిలో ఉన్న వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు అవసరాలను గుర్తించి పనిచేస్తానని అన్నారు. గ్రామంలో కోతుల బెడద విపరీతంగా ఉందని వాటితో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని సర్పంచ్ గా అవకాశం ఇస్తే శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు. అవసరమైతే ప్రభుత్వ సహకారంతో అధికారుల సూచన మేరకు గ్రామం చుట్టూ సోలార్ సిస్టం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. స్వచ్ఛమైన మంచినీటి ఏర్పాటుకు అవసరమైన వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని డైరీ ఫామ్ యాజమాన్యాల సలహాలు మేరకు రైతులకు చేయూతగా ఉంటానని తెలిపారు. గతంలో తమ ఆధ్వర్యంలోనే గ్రామంలో 90% సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రామాలయ నిర్మాణంలో భాగస్వాములమైనామని అన్నారు. ప్రస్తుతం అవకాశం కల్పిస్తే గ్రామంలో పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు చేపడతానని తెలిపారు.